క్లుప్తంగా

వనమహోత్సవం



శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో మొక్క నాటుతున్న ఈఓ, తదితరులు

కారేపల్లి: మడలంలోని ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహణాధికారి వేనుగోపాలాచార్యులు, పర్యవేక్షకుడు అనీల్ కుమార్ సోమవారం మొక్కలు నాటి మాట్లాడారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు ఆధ్యాత్మిక చింతనతో పాటు, పర్యావరణంతో మంచి ఆహ్లాదం, ఆరోగ్యం సిద్ధిస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామకార్యదర్శి రవికుమార్, ఆలయ ప్రధానపూజారి కైలాషశర్మ, ఆలయ సిబ్బంది మోహన్‌కృష్ణ, సాయిలలిత్ తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



సతీష్



సుధీర్

మధిర: మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన సీపీజీఈటీ ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థి కామన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎంట్రన్స్ టెస్ట్‌లో బి.సతీష్ ఎంఏ అర్థశాస్త్రంలో 207వ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఎం.సుధీర్ ఎంఏ అర్థశాస్త్రంలో 1808 ర్యాంకు సాధించినట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అరుణ తెలిపారు. దీంతో కళాశాల అధ్యాపక సిబ్బంది రవీంద్రారెడ్డి, డాక్టర్ ఇందిర, డాక్టర్ సుజాత, అఫ్రోజ్, శ్రీనివాసరావు, నాగరాణి, అనిత, మాధురి, వెంకటలక్ష్మి తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారు ప్రత్యేకంగా అభినందించారు.

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు నివాళి

కొణిజర్ల/ముదిగొండ: 'సమగ్ర శిక్ష'లో పనిచేస్తూ ఉద్యోగ భద్రత లేనందున, తక్కువ వేతనాలు, పని ఒత్తిడితో కుటుంబ పోషణ చేసుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డ సమగ్ర శిక్షా ఉద్యోగులకు సోమవారం కొణిజర్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో, న్యూలక్ష్మీపురం కేజీబీవీలో పాఠశాల సిబ్బంది నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తక్షణమే బేసిక్ పే అమలు చేసి ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య బీమా రూ.5 లక్షలు జీవిత బీమా రూ.10 లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి రూ.10 లక్షలు ప్రయోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్‌ఓ ఇందిర, పాఠశాల సిబ్బంది నిర్మల, సుహాసిని, కృష్ణవేణి, కల్పన, ఉమ, నాగమణి, సుకన్య, రాధ, ఉమాదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఐడీసీ చైర్మన్ మువ్వాకు సత్కారం

సత్తుపల్లి: తెలంగాణ రాష్ట్ర ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబును సోమవారం స్థానిక మెట్టాంజనేయస్వామి ఆలయ కమిటీ నిర్వాహకులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాల్నేని కాంతారావు, మల్లూరు అంకమరాజు, మందపాటి రవీందర్‌రెడ్డి, గోగినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భూమి అప్పగింత

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని బస్టాండ్ పక్కన ఇందిరా డెయిరీ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం భూమిలో 40 కుంటల భూమి కేటాయింపు చేసింది. కాగా.. సోమవారం ఈ భూమిని తహసీల్దార్ ఉషాశారద ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సర్వేయర్ రాజశేఖర్‌లు కొలత వేసి ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లుకు అప్పగించారు. నిర్దేశించిన భూమి వివరాలు, రికార్డులు అప్పగించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ, బాబురావు, శ్రీనివాసరెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురిపై కేసు నమోదు

చింతకాని: మండలంలోని బస్వాపురంలో భూవివాదానికి సంబంధించి సోమవారం ఘర్షణ తలెత్తింది. ఈ వివాదంలో ఆవుల తిరుపతిరావు, అతని భార్యపై పాతకక్షలను ఉంచుకుని ఆవుల శ్రీనివాస్, లింగయ్య లతో పాటు మరో ముగ్గురు దాడి చేసి అసభ్య పదజాలంతో దూషించారు. తిరుపతిరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగుల్‌మీరా తెలిపారు.

ర్యాలీ విజయవంతం చేయాలి

ముదిగొండ: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఈ నెల 13న ఢిల్లీ నుంచి హైదరాబాద్ వస్తున్నారని ఎమ్మెస్పీ జిల్లా నాయకుడు నూకల నాగేశ్వరరావు మాదిగ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించే భారీ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

ఇది శ్మశానవాటికేనా..?

- కంపచెట్ల నడుమే మృతదేహాల ఖననం
- అవస్థలు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



ఎర్రుపాలెంలో అధ్వానంగా ఉన్న శ్మశానవాటిక

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని హిందూ శ్మశాన వాటిక అధ్వానంగా ఉంది. ప్రతి శ్మశాన వాటికలో దహన వాటిక, (కాల్చడం) ఖనన వాటిక(పూడ్చటం) ఉంటాయి. అంత్యక్రియలను వారి ఆచారాల ప్రకారం నిర్వహించుకుంటారు. గత ప్రభుత్వం వైకుంఠధామం పేరుతో శ్మశాన వాటికల బాగు కోసం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.10లక్షల మేరకు కేటాయింపు చేసింది. కాగా ఈ నిధులతో అప్పటి పాలకవర్గం కేవలం శ్మశానంలోని దహన వాటిక మాత్రమే బాగు చేశారు. ఆ ప్రదేశానికి మాత్రమే చుట్టూ పెన్సింగ్ వేశారు. కాని ఇదే శ్మశానంలోని దాదాపు ఎకరానికి పైగా ఉన్న ఖనన వాటిక(బొందల గడ్డ) భూమిని మాత్రం మరమ్మతులు చేయకుండా వదిలేశారు. ఈ ప్రదేశంలో హిందూ మతానికి చెందిన కొందరు తమ సాతాను మత సాంప్రదాయం పాటించే వారు మృతదేహాలను ఖననం చేయాల్సి ఉంది.

అధ్వానంగా మారిన బొందలగడ్డ..

బొందల గడ్డ ప్రదేశమంతా దట్టంగా సర్కార్ ముళ్ల కంపతో నిండి ఉంది. దీంతో మృతదేహాలను ఖననం చేసే చోటే లేకుండాపోయింది. ఇది ఇలా ఉంటే రోడ్డు నుంచి శ్మశాన వాటిక భూమిలోకి వెళ్లే మార్గం ప్రమాదకరంగా ఉంది. మృతదేహాలను మోసుకెళ్లడం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. ఈ దారిలో చిన్న కాల్వ ఉండటంతో వర్షం కురిసినప్పుడు మోకాలి లోతు మేరకు బురద ఉండడంతో.. మృతదేహాలను తీసుకెళ్లే సమయంలో పాడిపై నుంచి కిందకు ఒరిగేపోయే పరిస్థితి నెలకొంది.ఉంది.

కనీస వసతులు కరువు..

పంచాయతీ పాలకవర్గం కేవలం దహన వాటికను మాత్రమే బాగుచేసి.. ఖనన ప్రక్రియ నిర్వహించే ప్రాంతాన్ని నిర్లక్ష్యంగా వదిలేయడం సరికాదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాలు ఖననం చేసిన తర్వాత మృతుని కుటుంబసభ్యులు స్నానాలు చేయడానికి ఏర్పాటు చేసిన తాగునీటి బోరు విద్యుత్ మోటారు కాలిపోయింది. దీంతో అంత్యక్రియలకు వచ్చిన వారు కొద్ది దూరంలో ఉన్న వాటర్ సప్‌లై సంప్ వద్దకు వెళ్లి స్నానాలు చేయాల్సి వస్తుంది.

అవస్థలు పడుతున్న ప్రజలు..

గ్రామంలోని జిల్లాపరిషత్ రోడ్డు నుంచి శ్రీఆంజనేయస్వామి టెంపుల్ వీధిగుండా మృతదేహాలను మోసుకుంటూ హిందూ శ్మశాన వాటికకు చేరుకోవాల్సి ఉంది. వీధిచివర నుంచి శ్మశాన వాటిక వరకు దాదాపు 2 కి.మీ మేరకు ఉన్న రహదారి అంతటా పిచ్చి చెట్లతో అధ్వానంగా ఉంది. దీనిని బీటీ రోడ్డుగా మార్చాలని గ్రామస్తులు పలుమార్లు అధికారులు, పాలకులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదు. కనీసం గ్రామీణ ఉపాధిహామీ పథకంలోనైనా ఈ పనులు చేసుంటే బాగుండేది. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందిస్తారో.. లేదోనని గ్రామస్తులు ఎదురు చూస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..



వైకుంఠధామంలోని ఖనన వాటికలో ముళ్లకంప పెరిగిన మాట నిజమే. సమస్య తీవ్రత ఉంది. ఇటీవల బాధ్యతలు చేపట్టాను. శ్మశానవాటికకు వెళ్లి పరిశీలించి.. అక్కడి సమస్యలు తెలుసుకున్నా. ఖనన వాటికలోని సమస్యలను పరిష్కరించే దిశగా అవసరమైన మేరకు చర్యలు తీసుకుంటాం.

– ఏలేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, ఎర్రుపాలెం

బాగు చేయాలి..



ఖనన వాటిక(బొందల గడ్డ)లో దట్టమైన సర్కార్ ముళ్లకంప చెట్లు ఉంటే మృతదేహాలను ఎలా ఖననం చేస్తారు. ఈ ప్రదేశం ఎకరానికి పైగా ఉన్నప్పటికీ.. సెంటు భూమి మాత్రమే శుభ్రంగా ఉంది. పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి నిధులు మంజూరు చేసి బాగు చేయాలి.

– కూరెళ్ల శంకర్, గ్రామస్తుడు, ఎర్రుపాలెం

విషజ్వరాల వ్యాప్తిని అరికట్టాలి



వైరారూరల్: సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఓడబ్ల్యూ నాయకులు

వైరారూరల్/కొణిజర్ల: గ్రామాల్లో వ్యాపిస్తున్న విషజ్వరాలను అరికట్టాలని పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో వైరా ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ వెంకటేశ్వర్‌రెడ్డికి, కొణిజర్లలోని ఎంపీడీఓ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రాలను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు గోకినపల్లి లలిత, ఉపాధ్యక్షురాలు ఝాన్సీ మాట్లాడారు. డెంగీ కేసులు హైదరాబాద్ తర్వాత ఖమ్మం జిల్లాలోనే అధికంగా 287 కేసులు నమోదయ్యాయని, దీంతో పాటు, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ కేసులు అధికంగా నమోదైయ్యాయని, ప్రజలు అనారోగ్యాల పాలైన ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. తక్షణమే వైద్య ఉన్నతాధికారులు స్పందించి పల్లెల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకురాళ్లు మోదుగు లాలమ్మ, నునావత్ నీల, నాయకులు సాయమ్మ, సంధ్య, రేవతి, యశోద, నునావత్ నీల, సాయమ్మ, సంధ్య, రేవతి, యశోద తదితరులు పాల్గొన్నారు.

డెంగీ వ్యాధిపై అవగాహన

మధిరరూరల్: ఖమ్మంపాడు ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలోని దళిత కాలనీలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించి డెంగీ వ్యాధి, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పారామెడికల్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించడంతోపాటు జ్వర పీడితులకు రక్త పరీక్షలు చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేశారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొని చిరు వ్యాధులకు చికిత్స చేసి ఉచితంగా మందులు అందించారు. ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య పరిస్థితి గురించి అంగన్‌వాడీ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ టీచర్ పద్మజ, ఏఎన్ఎం నాగమణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కు అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

చింతకాని: మండలంలోని బస్వాపురం గ్రామంలో లబ్ధిదారులకు సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కన్నెబోయిన గోపి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామానికి చెందిన కుక్కల రమాదేవి, మామిడాల వినోద లకు వైద్య ఖర్చుల నిమిత్తం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క సిఫార్సుతో మంజూరైన రూ.84 వేల విలువ గల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షాజహాన్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, ఉస్మాన్, తిరుమల రావు, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

బాల సాహిత్యం.. వికాసం.. విజ్ఞానం



బాలసాహిత్యం పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

సత్తుపల్లిరూరల్: పాఠశాలలో చదివే విద్యార్థులు భాషతో పాటు మనో వికాసం చెందడానికి బాల సాహిత్యం ఎంతగానో ఉపకరిస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. గ్రంథపాలకుల దినోత్సవం, ఎమ్మెల్యే రాగమయి జన్మదినోత్సవాల సందర్భంగా సోమవారం సత్తుపల్లి సృజన సాహితీ సమాఖ్య నిర్వాహకులు కలిసి తమ సంస్థ ద్వారా ప్రచురించిన బాల సాహిత్యాన్ని అందించారు. కార్యక్రమంలో జి.రామకృష్ణ, పసుపులేటి నాగేశ్వరరావు, బి.మధుసూదన్‌రాజు, బ్రహ్మచారి పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'హర్ ఘర్ తిరంగా'

ఏన్కూరు: బీజేపీ ఆధ్వర్యంలో మండలంలోని ఏన్కూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కొవ్వూరి నాగేశ్వరరావు పాఠశాలలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బానిసత్వం నుంచి విముక్తి కలిగించిన మహనీయులను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నల్లబోతు రమేష్, నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణ, లక్ష్మీనర్సు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ



కల్లూరు: విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఆళ్లకుంట

కల్లూరు/కల్లూరురూరల్: మండలంలోని కల్లూరు ప్రాథమిక పాఠశాలలోని 150మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆళ్లకుంట నరసింహారావు ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, వాటర్ బాటిళ్లు, ఎరైజర్లు అందజేశారు. అదే విధంగా ఎర్రబోయినపల్లిలో ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు పోట్రు చక్రి ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు నాగపద్మ, పద్మ, ఏఎంసీ చైర్మన్ నీరజాదేవి, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ చౌదరి, సత్యంబాబు, కేవీఆర్, సత్యనారాయణరెడ్డి, శ్రీకాంత్, వేమిరెడ్డి అన్విరెడ్డి, రమేష్, సాంబశివరావు, కృష్ణారెడ్డి, ఉస్మాన్, బాజి, సురేష్, తురాబల్లి, విజయారావు, కాంతారావు, రాజు, పోట్రు అర్జున్ రావు, రాంబాబు, గోపాలకృష్ణ, దొడ్డపునేని శ్రీను, బత్తుల రాము, కాకర్ల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రహ్మణపల్లికి చెందిన సుమారు 15 కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా.. వారిని ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, పణితి సైదులు పాల్గొన్నారు.

రుణమాఫీ నగదు పంపిణీ



నగదు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ దొండపాటి

మధిర: ఖమ్మంపాడు ప్రాథమిక సహకార పరపతి సంఘంలో రుణమాఫీ వర్తించిన రైతులకు డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం రుణమాఫీ డబ్బులు పంపిణీ చేశారు. ఈ సొసైటీలో 100మంది సభ్యులకు రూ.57,52,893 రుణమాఫీ వర్తించింది. ఈ సందర్భంగా దొండపాటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడం వల్ల రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ యర్రం శ్రీనివాస్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

బీమా నగదు అందజేత



బీమా నగదు అందజేస్తున్న డీసీసీబీ మేనేజర్ దివ్య

ఎర్రుపాలెం: మండలంలోని అయ్యవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ సభ్యులు, గుంటుపల్లిగోపవరం గ్రామానికి చెందిన రైతు మండదపు సూర్యనారాయణ ఇటీవల మృతి చెందాడు. ఈయన పేరిట సొసైటీలో గ్రూపు ఇన్సూరెన్స్ చేయించడంతో రూ.50 వేలు బీమా నగదు మంజూరైంది. కాగా ఈ నగదును మృతుని నామినీ, భార్య రమాదేవికి సోమవారం మండలకేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్ కార్యాలయంలో మేనేజర్ దివ్య, సొసైటీ చైర్మన్ అనుమోలు సాంబశివరావులు అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్, సీఈఓ మోహన్‌రావు, సిబ్బంది మురళీ, రమణారెడ్డి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు

మధిరరూరల్: దెందుకూరు గ్రామ డీవైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. యాంటీ డ్రగ్స్ బ్యానర్లతో ప్రదర్శన నిర్వహించి మాదక ద్రవ్యాల నివారణపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ.. గంజాయి రహిత సమాజంలో అందరూ భాగస్వాములు కావాలని, జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల డీ అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డ్రగ్స్ వినియోగం నగరాలను దాటి పల్లెల్లోకి ప్రవేశించిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మురళి, ధర్మ, శివ, తిరుమలరావు, సాయికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ



బోనకల్ ప్రజావాణిలో దరఖాస్తులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

బోనకల్: ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. బోనకల్ మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కోటేశ్వరావు, మాజా ఎంపీపీ నాగేశ్వరావు, పంతు, శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండలో మూడు..

ముదిగొండ: ముదిగొండ మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో.. ముగ్గురు వివిధ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందించారు. గృహజ్యోతికి ఒకటి, రెవెన్యూకు సంభందించి రెండు దరఖాస్తులు అందించారు. ఎంపీడీఓ శ్రీధర్‌స్వామి, ఎంపీఓ వాల్మీకి కిషోర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చింతకాని ప్రజావాణిలో తొమ్మిది..

చింతకాని: చింతకాని మండల పరిషత్ కార్యాలయంలో 9 మంది పలు సమస్యలపై దరఖాస్తు చేసుకున్నారు. వాటిలో తహసీల్‌కి సంబంధించిన దరఖాస్తులు 3, మండల పరిషత్ కార్యాలయానికి సంబంధించిన 3, కార్మిక శాఖకు సంబంధించి 2, వ్యవసాయానికి సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు తహసీల్దార్ అనంతరాజు తెలిపారు. ఎంపీడీఓ రామయ్య పాల్గొన్నారు.

కల్లూరులో పదిహేను..

కల్లూరురూరల్: కల్లూరు తహసీల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 15 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ పులి సాంబశివుడు తెలిపారు. వీటిలో 13 దరఖాస్తులు రెవెన్యూకు సంబంధించినవి కాగా.. ఒకటి పంచాయతీరాజ్, మరొకటి వ్యవసాయశాఖకు సంబంధించినవి తెలిపారు.

రైతులందరికీ పట్టాలు ఇవ్వాలి



తహసీల్దార్ యోగేశ్వరరావుకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లి: సత్తుపల్లి డివిజన్ పరిధిలో పోడు భూములు, ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న రైతులందరికీ పట్టాలివ్వాలని న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తుంది. సోమవారం సత్తుపల్లి తహసీల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వారు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్తుపల్లి డివిజన్ పరిధిలోని 1994 నుంచి పోటు భూములు, ప్రభుత్వ భూములు గిరిజన ప్రజలు సాగు చేసుకుంటున్న భూములు అన్నింటికి పట్టాలిచ్చి ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయాలన్నారు. ఈ విషయమై పలుమార్లు ప్రభుత్వాలకు విన్నవించుకున్నా.. పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం సర్వే చేసి పట్టాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎస్‌కె ఉమర్, ఏఐకేఎంఎస్ నాయకులు లక్ష్మణరావు, జానీ, గోపాలరావు, గంగమ్మ, నాగమణి, సాంబశివరావు, సత్తుపల్లి డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



ముదిగొండ: గంధసిరిలో లక్ష్మీ పిండి మిల్లును ప్రారంభిస్తున్న డీపీఎం

ముదిగొండ: ప్రతి ఒక్క మహిళా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీపీఎం పద్మ పేర్కొన్నారు. మండలంలోని గంధసిరిలో సోమవారం మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా లక్ష్మీ పిండి.. కారం మిల్లును ప్రారంభించారు. కార్యక్రమంలో సీసీలు నాగేశ్వరరావు, గ్రామదీపికలు, వాచేపల్లి లక్ష్మి, నారపరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బోనకల్‌లో..

బోనకల్: మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి యూనిట్లను సోమవారం తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీఓ రాజు, ఎంపీఓ శాస్త్రీ, ఐకేపీ ఏపీఓ పద్మలత ప్రారంభించారు. కార్యక్రమంలో వీఓ సభ్యులు పాల్గొన్నారు.

బనిగండ్లపాడు గ్రామంలో..

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రూ.2లక్షల చొప్పున రుణాలు పొందిన ఇరువురు మహిళలు ఎస్.విజయలక్ష్మి, దండమూడి సుజాతలు ఏర్పాటు చేసుకున్న రెడీమేడ్ షాపు, వెల్డింగ్ షాపులను సోమవారం స్థానిక ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ ఎన్ అభిషేక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ సీసీ శాంతకుమారి, సొసైటీ అధ్యక్షుడు అక్కిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి



వైరాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వేంసూరు: మాట్లాడున్న మట్టా దయానంద్

వైరా/తల్లాడ/వేంసూరు: ఈ నెల 15న వైరాలో నిర్వహించే సీఎం సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ తెలిపారు. సోమవారం వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో, తల్లాడ ఆర్‌బీ గార్డెన్‌లో, వేంసూరు మండలంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వైరాలో రూ.2 లక్షల రుణమాఫీ, సీతారామా ప్రాజెక్ట్ నీటి విడుదల వంటి రెండు కార్యక్రమాలను ప్రారంభించనున్నారని, ఈ సందర్భంగా వైరాలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు. తల్లాడ మండలంలోని ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం వస్తున్నారని రహదారి మరమ్మతులు



రోడ్డు మరమ్మతులు చేస్తున్న కార్మికులు

కొణిజర్ల: వైరాలో ఈనెల 15న జరిగే సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననుండగా ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు రోడ్ల మరమ్మతులపైనా దృష్టి పెట్టారు. కొణిజర్ల మండలం తనికెళ్ల నుంచి వైరా వరకు జాతీయ రహదారిపై అడుగుకో గుంతలు ఏర్పడగా ఇటీవల వానతో మరింత ఇబ్బంది ఎదురవుతోంది. సీఎం సభకు కార్యకర్తలను తరలించడంలో నాయకులు నిమగ్నం కాగా.. దెబ్బతిన్న రహదారి మరమ్మతులను అధికారులు సోమవారం మొదలుపెట్టారు.

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

పెనుబల్లి: పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటర్ జాబితాను పకడ్బందీగా రూపొందించాలని డీఎల్‌పీఓ రాంబాబు కార్యదర్శులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం డీఎల్‌పీఓగా బాధ్యతలు చేపట్టిన రాంబాబును పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమాదేవి, ఎంపీఓ రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం

సత్తుపల్లిటౌన్: త్యాగాలు, పోరాటాలే ధ్యేయంగా ఏఐఎస్ఎఫ్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర మాజీ నాయకుడు ఎస్.కిరణ్‌కుమార్ అన్నారు. పట్టణంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి.. పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామకృష్ణ, రాము, సాయి, గోపి, పల్లవి, సునీత, మమత, శ్వేత, అరుణ పాల్గొన్నారు.

పాత పెన్షన్‌ను పునరుద్ధరించాలి



కారేపల్లి రైల్వే స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

కారేపల్లి: సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కారేపల్లి రైల్వే స్టేషన్ ముందు రైల్వే ఉద్యోగులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డోర్నకల్ సెక్షన్ అసిస్టెంట్ సెక్రటరీ భూక్యా బాలాజీ మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18 నెలల డీఏ ను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ యూత్ కోకన్వీనర్ నల్లమాద రమేష్, పరిటాల మధు, మంగీలాల్, ఎం శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.